
దాసర్లపల్లి తండాల్లో ప్రచారం చేస్తున్న మాజీ ఎంపీపీ వట్నాల ఈశ్వర్‌గౌడ్


పార్టీ కార్యాలయం ప్రారంభించిన జయేందర్ ముదిరాజ్


కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న మురుకుంట్ల అరవింద్‌శర్మ

# బీఆర్ఎస్‌కు పట్టం కట్టండి

- మంత్రి సబితాఇంద్రారెడ్డితోనే నియోజకవర్గం మరింత అభివృద్ధి
- ఓటుతో ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పాలె..
- పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించాలి

ఆర్కేపురం, నవంబర్ 11: దేశంలో ఎక్కడాలేని విధంగా సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలంతా బీఆర్ఎస్‌కు అండగా ఉన్నారని మహేశ్వరం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ తెలిపారు. మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డికి మద్దతుగా శనివారం ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ ఫేజ్-3లో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మంత్రి సబితాఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చి, మహేశ్వరం ఎమ్మెల్యేగా సబితాఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలుస్తుందన్నారు. ఒక మెడికల్ కళాశాల, రెండు డిగ్రీ, రెండు జూనియర్ కళాశాల, మహిళా పాల్‌టెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేసిందన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా సబితాఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధే కనిపిస్తుందన్నారు. 2014కు ముందు ఎట్లుండే తెలంగాణ సీఎం కేసీఆర్ సారథ్యంలో ఇప్పుడు ఎట్లా మరిందో ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తున్న వ్యక్తిని గెలిపించుకుంటే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు.

### అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్టాలి

కందుకూరు. నవంబర్ 11 : అభివద్ధి సంక్షేమాన్ని చూసి మంత్రి సబితా ఇంద్రారెడ్డికి పట్టం కట్టాలని మాజీ ఎంపీపీ వట్నాల శోభ ఈశ్వర్‌గౌడ్ తెలిపారు. శనివారం దాసర్లపల్లి తండా, మాన్యగూడ తండాల్లో ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి సబితా ఇంద్రారెడ్డిని భారీ మోజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు మహిళా నేతలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలి

కందుకూరు, నవంబర్ 11: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్ తెలిపారు. మండల పరిధిలో ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రిని గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కరిస్తారని వివరించారు. ఇప్పటికే విజయం ఖాయమైందని.. మెజార్టీ కోసం కష్టపడి పని చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ సామ ప్రకాశ్‌రెడ్డి, డైరెక్టర్ పాండురంగారెడ్డి, మాజీ సర్పంచ్ రాయిచెట్టు యాదయ్య, మండల సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు పిట్టల యాదగిరి, లక్ష్మణాచారి, బొక్క వెంకట్‌రెడ్డి, బుగ్గరాములు, తదితరులు పాల్గొన్నారు.

### మహేశ్వరంలో ఎగిరేది గులాబీ జెండానే

మహేశ్వరం, నవంబర్ 11: మహేశ్వరం నియోజకవర్గంలో ఎగిరేది గులాబీ జెండానే అని బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు అంగోతు రాజునాయక్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధి సంక్షేమానికి పట్టం కడుతారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీతోనే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే.. ప్రజలు బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాజకీయాలకు అతీతంగా ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ప్రజలు మరోసారి గెలిపించాలని పేర్కొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత


పట్టుకున్న మద్యం సీసాలు చూపిస్తున్న ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ టి.లక్ష్మణ్ గౌడ్

హయత్‌నగర్, నవంబర్ 11: అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను పట్టుకున్న ఘటన హయత్‌నగర్ ఎక్సైజ్‌పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. ఈ మేరకు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ టి.లక్ష్మణ్‌గౌడ్ కేసు వివరాలను వెల్లడించారు. ఆటోనగర్‌లో ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు చేపడుతుండగా అనుమానాస్పదంగా వెళ్తున్న స్కూటీని పరిశీలించగా రూ.6వేలు విలువైన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### అక్రమ మద్యం రవాణాపై కేసులు నమోదు

మహేశ్వరం, నవంబర్ 11: అక్రమ మద్యం రవాణాపై పలు కేసులు నమోదు చేస్తున్నామని ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవీందర్‌రావు తెలిపారు. శనివారం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మహేశ్వరం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటి నుంచి నేటి వరకు మొత్తం 72 కేసులు నమోదు కాగా.. 20 మందిని అరెస్టు చేశామని తెలిపారు. రూ.2,58,00,328 విలువగల మద్యం, నా టు సా రా ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ హనుమంతరావు, సీఐ వీణారెడ్డి, ఎస్సై ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


మహేశ్వరం ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవీందర్‌రావు

### అభ్యంతరాలుంటే ఫోన్ చేయండి..

మహేశ్వరం, నవంబర్ 11: మహేశ్వరం నియోజకవర్గం అసెంబ్లీ పరిధిలో ప్రజలకు ఎటువంటి అభ్యంతరాలు, సందేహాలు ఉన్నా ఫోన్‌లో తనను సంప్రదించాలని అసెంబ్లీ ఎన్నికల పరిశీలకుడు రాంకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో ప్రజలు.. రాజకీయ నాయకులకు ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా 78421 62999లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్లు మహమూద్ అలీ, గోపాల్, డిప్యూటీ తాసీల్దార్‌లు నవత, శేఖర్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



మహేశ్వరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మహేశ్వరం ఎన్నికల పరిశీలకుడు రాంకుమార్, రిటర్నింగ్ అధికారి సూరజ్‌కుమార్ తదితరులు

